# ఆధ్యాత్మిక విజ్ఞానం

## IFSS సమాచార ప్రవంతి

సంచిక 6, నవంబర్ 2013

లోపల....


I.F.S.S. - VI - 2
మానవ శరీరం - విశ్వ శరీరం - 4
మాస్టర్ C.V.V. యోగం - 8




**బ్రహ్మర్షి పత్రీజీ**
అధ్యక్షులు



**S.K. రాజన్**
ఉపాధ్యక్షులు



**M. స్వర్ణలత**
ప్రధాన కార్యదర్శి
ఎడిటర్ - IFSS News Letter



**జక్కా రాఘవరావు**
A.P. State Co-Ordinator

ఇందులో చిన్న 'i' వ్యక్తి తనను తాను గుర్తించుకునే శరీరం, మనస్సు వ్యక్తిత్వాలకు ప్రాతినిధ్యం వహిస్తే.. పెద్ద 'I' వ్యక్తి యొక్క శాశ్వత ఆత్మకు ప్రతీక. ఈ రెండు 'నేను'ల.. i, I ల.. కలయిక వ్యక్తిగత గుర్తింపుకూ, శాశ్వతమైన ఆత్మ గుర్తింపుకూ మధ్య ఐక్యతకు ప్రాతినిధ్యం వహిస్తుంది.

## " ఆధ్యాత్మిక విజ్ఞానం "

'ఆధ్యాత్మిక విజ్ఞానం' అంటే ఆధ్యాతికతను సశాస్త్రీయంగా పరిశోధించటం. మానవ శరీరంలోని ఆత్మ 'మనస్సు'గా పిలవ బడుతుంది. పదార్థంపై మనస్సు ఆధిపత్యం అన్నదే ఆధ్యాత్మికతలోని విషయం. ఈ విషయాన్ని వీలయినంత విస్తృతంగా అధ్యయనం చేయటమే ఆధ్యాత్మిక విజ్ఞానం. భూతలంపై ఆత్మాభివృద్ధి అత్యంత వేగంగా సంభవిస్తుంది. భూమిపై నేర్చుకునే విధంగా నేర్చుకోగలగటం అనేది మరే తలంలోనూ సాధ్యపడదు. భౌతిక శరీరం అనేది మనస్సు యొక్క ఖచ్చితమైన ప్రతిబింబం కనుక మన భౌతిక వాస్తవాన్ని సృష్టించుకునేది మనమే.

మనం మానవ రూపంలో వున్న దైవాలం; అమోఘమైన, ఆశాపూర్వకమైన మానవ అనుభవాల కోసం మనం ధ్యానం చేయాలి. ఆ నిశ్చలతలోని సృజనాత్మకత మనలను పునఃసృష్టి చేస్తుంది. ధ్యానశాస్త్రం అన్ని శాస్త్రాలకూ తల్లి. ఆత్మ శాస్త్రం విషయాలన్నిటికీ తల్లి. పదార్థం, శక్తి, ఆలోచన, చైతన్యం అనే నాలుగు విషయాలు మన పనులు, విషయాలలో వుంటూనే నిశ్చలతను నిలిపి వుంచుకోవాలి.

'సంపూర్ణత', 'శూన్యత' అనే రెండు విషయాలు మాత్రమే వున్నాయి తప్ప 'మాయ' అనేదేమీ లేదు. ప్రతి విషయమూ ఈ రెండింటి మధ్యే వుంటుంది. మైత్రేయ బుద్ధత్వంలో మైత్రి, బుద్ధి వున్నాయి. మైత్రిలో బేషరతు మైత్రి, షరతులతో కూడిన మైత్రి ఉన్నాయి. ఇంగిత జ్ఞానాన్ని, బుద్ధిని ఉపయోగించటమే షరతులతో కూడి మైత్రీ సాధన. సత్యం పరిపూర్ణమూ, శూన్యమూ; శూన్యత్వ సాధనే బుద్ధత్వ సాధన.

ప్రాపంచిక జ్ఞానం సగమే వండిన పదార్థం వంటిది. దాని నుండి అపరిపక్వ జీవితమే సాధ్యం. ఆధ్యాత్మిక జ్ఞానం మాత్రమే సరిగ్గా తయారుచేయబడి తినటానికి సిద్ధంగా వున్న పదార్థం వంటిది. దాని వలన మాత్రమే పరిపూర్ణ జీవితం సాధ్యం.

" శాకాహారులుగా వుండండి.. ధ్యానులుగా వుండండి.. ఆధ్యాత్మిక శాస్త్ర విద్యార్థులుగా వుండండి "

– బ్రహ్మర్షి పత్రీజీ

## భారతీయ ఆధ్యాత్మిక శాస్త్రవేత్తల సమాఖ్య

ఆధ్యాత్మిక పరివర్తనం ద్వారా ప్రశాంత, ఆనంద, ఆరోగ్య భారతం

www.ifss.in Be a Light unto Yourself www.pssmovement.org